క్లుప్తంగా

రాజీయే రాజమార్గం



మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి ఎస్.మణి

ఆమదాలవలస: సాధారణ విచారణకు బదులుగా మధ్యవర్తిత్వం ద్వారా కేసలను రాజీ చేయడం సులభతరమని దాన్ని న్యాయవాదులు అనుసరించాలని ఆమదాలవలస జూనియర్ సివిల్ జడ్జి కోర్టు జూనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయసేవా సంఘం చైర్మన్ ఎస్.మణి సూచించారు. కోర్టులో మంగళవారం మండల న్యాయసేవా సంఘం అధ్యక్షతన నిర్వహించిన సమావేశం (న్యాయ విజ్ఞాన సదస్సు)లో ఆమె పాల్గొని పలు సలహాలు, సూచనలు అందించారు. మధ్యవర్తిత్వం ద్వారా కేసులు పరిష్కారం వేగవంతంగా అవుతాయన్నారు. పలు కేసులు వివరించి వాటిని రాజీచేసేందుకు న్యాయవాదులు చర్యలు చేపట్టాలన్నారు. సీనియర్ న్యాయవాదులు తమ్మినేని అన్నంనాయుడు, పి.వి.నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

కల్యాణం.. కమనీయం



సీతారాముల కల్యాణాన్ని నిర్వహిస్తున్న వేదపండితులు

ఆమదాలవలస: ఆమదాలవలస మెయిన్ రోడ్ లక్ష్మీ టాకీస్ ఎదురుగా ఉన్న రామలయంలో వేదపండితుల ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి సీతారాముల కల్యాణం వైభవంగా నిర్వహించారు. ఆలయంలో ప్రతి నెలా నిర్వహించే ఈ కల్యాణ మహోత్సవాన్ని ఈ నెలలో పట్టణంలో ప్రముఖ వ్యాపారవేత్త జీడి ప్రసాద్ దంపతులు నిర్వహించారు. పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

నీలమణిదుర్గ అమ్మవారికి పూజలు



ఆలయంలో హోమం నిర్వహిస్తున్న అర్చకులు

పాతపట్నం: పాతపట్నం నీలమణిదుర్గ అమ్మవారికి సహస్ర నామార్చనలు, నీరాజన మంత్ర పుష్పాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. 49వ వార్షిక మహోత్సవాల్లో భాగంగా నాల్గోరోజు మంగళవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఖడ్గ నామాలతో కుంకుమార్చనలు, మాల మంత్ర హోమాలు నిర్వహించినట్లు ఈఓ వాసుదేవరావు తెలిపారు. ఆంధ్ర, ఒడిశాకు చెందిన భక్తులు తెల్లవారు జాము నుంచి అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

బంగారమ్మకు ప్రత్యేక పూజలు



బంగారమ్మకు పూజలు నిర్వహిస్తున్న భక్తులు

ఎల్.ఎన్.పేట: మండలంలోని లక్ష్మీనర్సుపేట గ్రామం వంశధార నదీ తీరంలో గల బంగారమ్మకు మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ నెల 28వ తేదీ వరకు బంగారమ్మ పెద్దపండగలను నిర్వహిస్తున్న సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. అమ్మవారికి ప్రధాన గటం ఏర్పాటు, భోగనివేదన తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు.

నేడు మండల సమావేశం

ఆమదాలవలస రూరల్: మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఉదయం 11 గంటలకు మండల సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ తమ్మినేని శారద అధ్యక్షతన నిర్వహించనున్నారు. ఈ మేరకు ఎంపీడీఓ ఎస్.వాసుదేవరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, మండల అధికారులు హాజరుకావాలని కోరారు.

నువ్వు పంట దిగుబడి బాగు



కుప్పగా వేసిన నువ్వు చేను

సారవకోట: మండలంలో ఈ ఏడాది నువ్వు పంట దిగుబడి అధికంగా వచ్చింది. ప్రతిఏటా మండలంలోని రంగసాగరంలో నీరు సమృద్ధిగా ఉండటంతో మండల కేంద్రంతో పాటు చుట్టు పక్కల గ్రామాల రైతులు రబీ వరి సాగు చేసేవారు. ఈ ఏడాది నీరు అనుకున్న స్థాయిలో లేకపోవడంతో రబీలో వరి సాగు చేయకుండా నువ్వు పంటను అధిక విస్తీర్ణం వేశారు. అయితే వాతావరణ పరిస్థితులు అనుకూలంగా రావడంతో దిగుబడి బాగుందని రైతులు తెలిపారు. ప్రస్తుతం మార్కెట్లో కిలో నువ్వులు రూ.110 వరకు కొనుగోలు చేస్తుండటంతో ఆదాయం బాగున్నట్లు తెలిపారు. ఈ ఏడాది ఎకరాకు క్వింటన్నర నుంచి రెండు క్వింటాళ్ల వరకు దిగుబడి వచ్చింది.

చిన్నారుల కోసం.. వేసవి శిబిరాలు సిద్ధం..





సంగీత నిలయంలో సాధన చేస్తున్న చిన్నారులు

- సంగీతం, నృత్యం, వాద్యపరికరాలపై శిక్షణ

శ్రీకాకుళం కల్చరల్: వేసవి సెలవులు ప్రారంభమయ్యాయి. పాఠశాలల తలుపులు మూతపడ్డాయి. దీంతో ఇన్నాళ్లు పుస్తకాలతో కుస్తీపట్టిన పిల్లలను బంధువుల ఇళ్లకు పంపడం, దర్శనీయ స్థలాలకు, పర్యాటక ప్రాంతాలకు తీసుకెళ్లడం సహజం. అయితే సరదాగా సెలవులను గడిపేస్తే ఏం ప్రయోజనం ఉండదు. చక్కనైన ప్రణాళికతో తల్లిదండ్రులు ఆలోచిస్తే సెలవులు సద్వినియోగం అవుతాయి. వారి అభిరుచి మేరకు ప్రత్యేకంగా ప్రణాళిక రూపొందించాలి. శారీరక, మానసిక వికాసానికి దోహదపడే క్రీడలు, అందరిలో గుర్తింపు తెచ్చే పలు రకాల కళలు వారిలో అంతర్గతంగా ఉండే నైపుణ్యాలను వెలికి తీసే అంశాలపై కూడా వారిలో ఆసక్తిని పెంపొందింప చేయాలి. ప్రస్తుత పోటీ ప్రపంచంలో రోజంతా పుస్తకాలతోనే కుస్తీలు పట్టే చిన్నారులకు ఉదయం పాఠశాలకు వెళ్లి సాయంత్రం వరకు ఉండి, అక్కడ నుంచి ట్యూషన్‌కు వెళ్లి ఇలా రోజంతా చదువుతోనే సమయం గడిపోతోంది. ఇతర అంశాలపై దృష్టి పెట్టేందుకు ఆసక్తి ఉన్నా అవకాశం లేకుండా పోయింది. వేసవి సలవులే చిన్నారులకు ఒక ఆటవిడుపు. ఈ రెండునెలలు తాము ఆడింది ఆటగా, పాడింది పాటగా గడిపేస్తారు.

సంగీత, నృత్యాల కోసం..

జిల్లాలో సంగీతం, నృత్యం, వాద్యపరికరాలు నేర్చుకోవడంపై పలు సంస్థలు, వ్యక్తులు శిక్షణలు ఇచ్చేందుకు సిద్ధమవుతున్నారు. వారి వివరాలు శాస్త్రీయ సంగీతం విషయానికి వస్తే యువతకు నానాటికీ ఇష్టం పెరుగుతోంది. దీంతో తమ పిల్లలకు వేసవిలో సంగీత సాధన చేయిస్తున్నారు. కొత్తగా వేదిక లెక్కి, బుల్లితెరలో జరిగే పాటల పోటీలలో పాల్గొనేందుకు చిన్నారులు ఉత్సాహం చూపుతున్నారు. అందుకోసం తల్లిదండ్రులు కూడా ముందుకు వస్తూ సంగీతాన్ని తమ పిల్లలకు నేర్పిస్తున్నారు. 40 రోజుల పాటు తరగతులను నిర్వహిస్తున్నారు.

శ్రీకాకుళం పట్టణంలో..

శ్రీకాకుళం పట్టణంలో నృత్యం నేర్చుకోవాలనుకు వాళ్ల సంప్రదాయం కూచిపూడి గురుకులం, కళ్లేపల్లిలో కూచిపూడి నృత్యం, కర్ణాటక సంగీతంపై వేసవి శిక్షణ తరగతులు జరుగుతున్నాయి. అక్కడికి వెళ్లేందుకు బస్సు సౌకర్యం కూడా ఏర్పాటు చేశారు. అక్కడే ఉండి నేర్చుకునేందుకు హాస్టల్ సౌకర్యం కూడా ఉంది. వివరాల కోసం 94406 81083 నంబర్‌ను సంప్రదించవచ్చు.

- పీఎన్ కాలనీలోని న్యూసెంట్రల్‌స్కూల్‌లో రఘుపాత్రుని శ్రీకాంత్, శివశ్రీ నృత్య కళానికేతన్ ఆధ్వర్యంలో పిల్లలకు శిక్షణ ఇస్తున్నారు. ఇక్కడ జూన్ పదో తేదీ వరకు కూచిపూడి, భరతనాట్యం, జానపద నృత్యం కూడా నేర్పుతున్నారు. ఆసక్తి ఉన్నవారు 94405 50330 నంబర్‌ను సంప్రదించాలి.
- శాంతినగర్ కాలనీ మూడో లైన్‌లో ఎన్.పి.కవిత, శ్రీసత్యసాయి నృత్య కళానికేతన్ ఆధ్వర్యంలో జూన్ పదో తేదీ వరకు శాస్త్రీయ నృత్యం, జాపద నృత్యాలు సాయంత్రం నేర్పుతారు. ఆసక్తి ఉన్నవారు 99515 43434 నంబర్‌ను సంప్రదించాలి
- అభినయ నృత్య నికేతన్ ఆధ్వర్యంలో తిమ్మరాజు నీరజ జూన్ పదో తేదీ వరకు సాయంత్రం ఐదు గంటల నుంచి భరతనాట్యం, కూచిపూడి, కోలాటం, జానపద నృత్యం, సంగీతం కూడా నేర్పుతారు. వివరాల కోసం 97055 37328 నంబర్‌ను సంప్రదించాలి.
- శృతిలయ సంగీత శిక్షణాలయంలో రెడ్డి సత్యన్నారాయణ పర్యవేక్షణలో ఈ నెల 31వ తేదీ వరకు శాస్త్రీయ సంగీతంలో ప్రాథమిక అంశాలు, భక్తి, దేశభక్తి, లలిత గీతాలు, భజన, కీబోర్డు, ట్రాక్ సింగింగ్, తబలా, డోలక్, ఎలక్ట్రానిక్స్ రిథమ్స్‌లో శిక్షణ ఇస్తారు. ఆసక్తి ఉన్నవారు 95027 57479 నంబర్‌ను సంప్రదించాలి.
- పట్టణంలోని ఆకీరా డ్యాన్స్ ప్లానెట్స్‌లో చిన్నారుల కోసం వేసవి శిబిరం నిర్వహిస్తున్నారు. ఇక్కడి స్పోకెన్ ఇంగ్లిష్, యోగా, అబాకస్, చెస్, డ్రాయింగ్, వెస్ట్రన్ డ్యాన్సు, భగవద్గీత, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ నేర్పుతారు. మూడు నుంచి 15 ఏళ్ల వయసు పిల్లలకు శిక్షణ ఇస్తారు. వివరాల కోసం 81434 94691 నంబరుకు సంప్రదించాలి.
- కత్తెరవీధిలోని శ్రీరాజరాజేశ్వరీ సంగీతం పీఠంలో సంగీత విభాగంలో సుసరాపు లక్ష్మీగణపతి శర్మ పర్యవేక్షణలో గాత్రం, వయోలిన్, కీబోర్డు, మృదంగంపై శిక్షణ ఇస్తారు. వివరాల కోసం 94405 13579 నంబర్లను సంప్రదించవచ్చు.
- పాండురంగవీధిలో ఉన్న వీఆర్ ఇనిస్టిట్యూట్‌లో కీబోర్డు, గిటార్, వోకల్ శిక్షణ ప్రారంభమైంది. మాస్టర్ సీహెచ్ వేంకటరావు ఆధ్వర్యంలో రెండు నెలలపాటు శిక్షణ ఇస్తున్నారు. గిటార్, కీబోర్డులపై మక్కువ ఉన్నవారు 93906 11285 నంబర్‌ను సంప్రదించాలి.



నృత్యంలో శిక్షణ పొందుతూ..

శిబిరాలు ఏర్పాటు

వేసవి సెలవుల కోసం ఎన్నో సంస్థలు ఆఫర్లతో ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేస్తుంటారు. పట్టణ ప్రాంతంలో ఇవి ఎక్కువగా ఉంటాయి. ఈ శిబిరాలలో కరాటే, యోగా, ఈత, చిత్రలేఖనం, సంగీతం, కంప్యూటర్, నృత్యం, వీణ, గిటార్ వంటి వాద్య పరికరాలు నేర్పడం వంటి అంశాలతో శిబిరాలు నిర్వహిస్తున్నారు.



లాఫింగ్ క్లబ్‌లో డ్రాయింగ్‌లో శిక్షణ పొందుతున్న విద్యార్థులు



పాతశ్రీకాకుళంలో సంగీత సాధన చేస్తున్న చిన్నారులు

డ్రాయింగ్, క్రాఫ్టులో ఉచిత శిక్షణ

పట్టణంలోని పాతశ్రీకాకుళం కలెక్టర్ బంగ్లా ఎదురుగా ఉన్న చిల్డ్రన్స్ లాఫింగ్ క్లబ్ ఆధ్వర్యంలో డ్రాయింగ్‌పై ఉచిత వేసవి శిక్షణ నిర్వహిస్తున్నట్లు రిటైర్డ్ డ్రాయింగ్ టీచర్ ఎల్.నందికేశ్వరరావు తెలిపారు. రోజూ ఉదయం ఎనిమిది గంటల నుంచి క్లాసులు జరుగుతాయి. ఐదేళ్ల పైబడి ఉన్నవారు డ్రాయింగ్, క్రాఫ్ట్, భరతనాట్యంలో శిక్షణ పొందవచ్చు. 94410 72761 నంబర్‌ను సంప్రదించాలి.

ఎన్నికల ఫలితాలపైనే చర్చ..!

- గెలుపోటములపై ముచ్చట
- ఎక్కడ చూసినా ఇదేతీరు



హిరమండలం: ఎన్నికల పోలింగ్ సోమవారం ముగిసింది. జిల్లాలో ఏ నలుగురు గుమిగూడిన ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థుల గెలుపోటములపైనే మంగళవారం చర్చ జరిగింది. గ్రామాల్లోని ప్రధాన కూడళ్లు, ఉపాధి పని ప్రదేశాలె, చెట్ల నీడన, రచ్చ బండలు, టీస్టాల్, బస్‌స్టాండ్, హోటళ్లు, కారాలయాలు, దుకాణ సముదాయాల్లో ఎక్కడ చూసినా ఓ ప్రధాన పార్టీ గెలుస్తోందని, లేదు వేరే పార్టీనే గెలుస్తోందని చర్చించుకుంటున్నారు. మొదటి నుంచిచి ఆ పార్టీ ప్రచారం బాగా చేసింది. కానీ డబ్బులు ఇవ్వకపోవడం వల్ల వెనుకబడిందని అంటున్నారు. పోలింగ్ ముందు రాత్రి ఈ పార్టీ క్వార్టర్ రూ.1000 నుంచి రూ.1500 ఎక్కువగా ఇచ్చిందని, లేదు ఆ వాడలో కొందరికి ఇచ్చి మరో వాడలో ఎక్కువగా ఇచ్చారని చర్చ జరుగుతోంది. దీంతో పాటు కొంత రాజకీయాల మీద ఆసక్తి ఉన్నవారు మీ నియోజకవర్గంలో ఎలా ఉంది, ఎవరు గెలుస్తారని ఇతర పాతాల్లో ఉంటున్న వారి బంధువులకు ఫోన్లుచేసి మరీ తెలుసుకుంటున్నారు. కొందరు నాయకులు చేసిన అభివృద్ధి, అభ్యర్థుల వ్యక్తిత్వం, వ్యతిరేకత, పంపిణీ చేసిన నగదు తదితర అంశాలపై అంచనాలు వేసుకుంటున్నారు.

మొన్నటి వరకు ప్రచారం..

మొన్నటివరకు గ్రామాలు, పట్టణాల్లో అభ్యర్థుల ప్రచార రథాలు, సభలు, సమావేశాలు, ర్యాలీలు, వీధుల్లో తిరుగుతూ హోరెత్తించారు. ఎన్నికల ముందు రోజు రాత్రి పంపకాలపై చర్చ జరిగింది. పోలింగ్ ముగిసింది. కార్యకర్తలు, గల్లీ లీడర్లు ఇప్పుడు గెలుపోటములపై బేరసారాలు వేసుకుంటున్నారు. పోలైన ఓట్లు, వచ్చే ఫలితాలు ఎలా ఉంటాయనే ఆలోచనలో ఎవరికి వారు అంచనాలు వేసుకుంటున్నారు.

విజయంపై ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ ధీమా

నరసన్నపేట: నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ధర్మాన కృష్ణదాస్ తన స్వగ్రామం మబగాంలో మంగళవారం అంతా బిజీ..బిజీగా గడిపారు. ఉదయానికే వచ్చిన కార్యకర్తలతో ఓటింగ్ సరళిపై మాట్లాడారు. గత మూడు నెలలుగా జనంతో ఉన్నారు. సార్వత్రిక ఎన్నికల తేదీ ప్రకటించి తరువాత మరింత విస్తృతంగా ప్రచారంలో పాల్గొన్నారు. పోలింగ్ సోమవారం ముగియడం, ఓటింగ్ అనుకూలంగా జరిగినట్లు కార్యకర్తల నుంచి సంకేతాలు రావడంతో హుషారుగా కనిపించారు. ఉదయానికే పలు గ్రామాల నుంచి వచ్చిన కార్యకర్తలు, నాయకులతో ముచ్చటించారు. పోలింగ్ సరళి గురించి అందరినీ అడిగి తెలుసుకున్నారు. వచ్చిన ప్రతీ ఫోన్ కాల్ రిసీవ్ చేసుకుని సమాధానం చెప్పారు. జిల్లాతో పాటు ఇతర జిల్లాల నుంచి అనేక మంది కృష్ణదాస్‌కు ఫోన్లు చేసి పోలింగ్ సరళి గురించి ఆరా తీశారు. పోలింగ్ అంతా వైఎస్సార్‌సీపీకి అనుకూలంగా జరిగిందని, వైఎస్ జగన్‌ను ముఖ్యమంత్రిగా ప్రజలు మరో సారి కోరుకుంటున్నారని, దీనికి సంకేతం పోలింగ్ శాతం పెరగడమేనన్నారు. నరసన్నపేటలో కూడా మనం మంచి మెజార్టీతో గెలుస్తామన్నారు. ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఇన్నాళ్లు సైనికుల్లా పనిచేసిన నాయకులు, కార్యకర్తలు అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు. జూన్ 4న సంబరాలకు సిద్ధంగా ఉండాలన్నారు.

రెసిడెన్సియల్ పాఠశాలలకు విద్యార్థుల ఎంపిక



పొన్నాన సౌమ్య



గొండు మోహిత్



పోలాకి పవన్‌సాయి

సారవకోట: మండలంలోని అవలింగి జేబీటీ పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు జిల్లాలోని పలు రెసిడెన్సియల్ పాఠశాలల్లో ఐదో తరగతిలో ప్రవేశానికి ఎంపికయ్యారు. గత నెలలో జరిగిన రెసిడెన్సియల్ పాఠశాలల ప్రవేశ పరీక్షల ఫలితాలు మంగళవారం విడుదలయ్యాయి. వీరిలో గొండు మోహిత్, పోలాకి పవన్‌సాయి ఎస్.ఎం.పురం, పొన్నాన సౌమ్య వంబరవెల్లి రెసిడెన్సియల్ పాఠశాలలకు ఎంపికైనట్లు పాఠశాల డైరెక్టర్ మోహనగాంధీ తెలిపారు.

మహిళా ఓటర్లు పోటెత్తారు

ఎల్.ఎన్.పేట: సార్వత్రిక ఎన్నికల్లో మహిళా ఓటర్లు పోటేత్తారు. 2019 ఎన్నికల్లోనూ మహిళా ఓటర్లు ఎక్కువగా తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. 2024 ఎన్నికల్లోనూ మహిళలే అధికంగా ఓటు హక్కు వినియోగించుకోవటంతో ఈ ఎన్నికల్లోనూ రెడ్డి శాంతిని ఎమ్మెల్యేగా ఓటు వేసి ఉంటారని పలువురు చర్చించుకుంటున్నారు. పురుషులు కంటే మహిళలు 3,084 మంది ఎక్కువగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పాతపట్నం నియోజకవర్గంలోని ఎల్.ఎన్.పేట, కొత్తూరు, హిరమండలం, పాతపట్నం, మెళియాపుట్టి మండలాల్లో 322 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ జరిగింది.

పాతపట్నం నియోజకవర్గంలో ఓట్ల నమోదు వివరాలు..

ఓటర్ల వివరాలు	మొత్తం ఓట్లు	పోలైన ఓట్లు
పురుషులు	1,12,367	78,510
మహిళలు	1,12,936	81,549
థర్డ్‌జండర్	10	03
మొత్తం	2,25,313	1,60,107

2019 ఎన్నికల్లో మహిళా ఓటర్లు 74,514 మంది ఓట్లు వేశారు. 2024 ఎన్నికల్లో 78,251 మంది మహిళలు ఓట్లు వేశారు. 2019 ఎన్నికల్లో ఓటింగ్ శాతం 79.82 కాగా.. 2024 ఎన్నికల్లో 79.52 శాతం నమోదైంది.

ఆమదాలవలస నియోజకవర్గంలో

ఆమదాలవలస: ఆమదాలవలస నియోజకవర్గంలో సోమవారం జరిగిన ఎన్నికల్లో మహిళా ఓటర్లు అధికంగా పాల్గొన్నారు.

సంవత్సరం	మొత్తం ఓట్లు	పోలైన ఓట్లు	పురుషులు	స్త్రీలు	ఇతరులు
2019	1,89,677	1,51,401	73,500	74614	00
2024	1,93,858	1,54,357	76,103	78,251	03

భారీగా పోలింగ్

ఎల్.ఎన్.పేట: సార్వత్రిక ఎన్నిక ప్రక్రియ ముగిసింది. మండలంలో మొత్తం ఓట్లు 28,485 మంది ఓటర్లున్నారు. 19,405 మంది ఓటర్లు 40 పోలింగ్ కేంద్రాల్లో ఓటు హక్కు వినియోగించుకున్నారు.

నమోదైన ఓట్ల వివరాలు ఇలా ఉన్నాయి

పోలింగ్ కేంద్రం	మొత్తం ఓట్లు	పోలైన ఓట్లు
పెద్దకొల్లివలస	969	814
స్కాట్‌పేట	414	362
మొదుగువలస	543	440
జగన్నాథపురం	181	144
కొమ్మువలస	814	620
బొరమాంబాపురం	344	298
గొట్టిపల్లి	889	740
యంబరాం	1045	885
బొడ్డవలస	366	326
ఫాక్సుదొరపేట	193	149
ఎల్.ఎన్.పేట	458	335
ఎల్.ఎన్.పేట	592	433
ఎల్.ఎన్.పేట	953	760
ఎల్.ఎన్.పేట	712	535
రోటరీనగర్	599	445
మిరియాపల్లి	772	602
వాడవలస	413	263
ధనుకువాడ	805	627
కోవిలాం	820	667
చింతలబడవంజ	925	681
డొంకలబడవంజ	644	509
కవిటి	243	209
రావిచెంద్రి	720	526
రావిచెంద్రి	537	391
పూశాం	488	392
చొర్లంగి	935	764
జాడుపేట	415	337
బొత్తాడసింగి	744	605
కరకవలస	997	770
శ్యామలాపురం	975	715
మల్లిఖార్జునపురం	697	487
తురకపేట	549	368
కృష్ణాపురం	684	458
సుమంతాపురం	534	399
బొర్రంపేట	736	555
వలసపాడు	409	310
ముంగెన్నపాడు	676	525
సిద్ధాంతం	355	271
దబ్బపాడు	907	688

నరసన్నపేటలో 80.79 శాతం పోలింగ్ నమోదు



నరసన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో క్యూలో ఉన్న మహిళలు

నరసన్నపేట: సార్వత్రిక ఎన్నికల్లో పోలింగ్ భారీగా నమోదైంది. రాజకీయ పార్టీలకు ఈ ఎన్నికలు ప్రతిష్ఠగా మారడంతో పంచాయతీ ఎన్నికలను తలపించాయి. నరసన్నపేటలో ఎప్పుడూ ఇంత అధికంగా పోలింగ్ నమోదు కాలేదు. 2.14,866 ఓట్లు ఉండగా 1,73,029 ఓట్లు పోలయ్యాయి. గత ఎన్నికల కంటే 6,802 ఓట్లు ఎక్కువగా పోలయ్యాయి. పురుషులు కంటే మహిళలే అధికంగా ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద సౌకర్యాలు బాగుండటంతో ఎండ తీవ్రత అధికంగా ఉన్నా ఓటు వినియోగించుకునే వారి శాతం బాగా పెరిగింది. జిల్లాలో ఇతర నియోజకవర్గాలతో పోల్చి చూస్తే నరసన్నపేట నియోజకవర్గంలో పోలింగ్ అధికంగా జరిగింది. వృద్ధులు, యువకులు ఇలా అన్నివర్గాల వారూ ఆసక్తితో ఓటు హక్కు వినియోగించుకున్నారు.

ఓట్ల నమోదు ఇలా..

నరసన్నపేట మండలంలో సోమవారం జరిగిన పోలింగ్‌లో 52,622 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం ఓట్లు 65,065 కాగా 80.87 శాతం మంది ఓటు వేశారు. నరసన్నపేట టౌన్‌లోని 23 పోలింగ్ కేంద్రాల్లో 16,208 మంది ఓటు వేశారు. మండలంలో పోలింగ్ కేంద్రం వారీగా పోలైన ఓట్లు ఇలా ఉన్నాయి. చోడవరంలో 928, పారసిల్లిలో 701, రెల్లివలసలో 238, సుందరాపురంలో 744 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. కంబకాయలో 1441, కరగాంలో 831, నర్సింగపల్లిలో 498, అంప్లాంలో 170 మంది, నారాయణవలసలో 507, బాలసీమలో 371 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. బసివలసలో 491, చిక్కాలవలసలో 530, మామిడివలసలో 219, నడగాంలో 1195 మంది, చెన్నాపురంలో 1718 మంది, కొబగాంలో 557, బాడాంలో 440 మంది, తెలగవలసలో 468, తోటాడలో 350 మంది ఓటు వేశారు. లుకలాంలో 855, కొత్తపోలవలసలో 490, నర్సింగరాయుడుపేటలో 383, అంబోజీపేటలో 821 మంది, కామేశ్వరిపేటలో 1090 మంది, ఉర్లాంలో 2079, వీఎన్‌పురంలో 367, గోకయ్యవలసలో 285, చేనులవలసలో 205, మడపాంలో 2081 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. యారబాడు పంచాయతీలో 1241, కోమర్తిలో 1362, దూకలపాడులో 1005, గొట్టిపల్లిలో 914, సత్యవరంలో 1457 మందిఓటు వేశారు. బోరిగివలసలో 1923, రావులవలసలో 877, గుండివల్లిపేటలో 494, దేవాదిలో 1010, పోతయ్యవలసలో 623 మంది ఓటు వేశారు. కిల్లాంలో 733, మాకివలసలో 1455 మంది, గోపాలపెంటలో 848, తామరాపల్లిలో 1169, జమ్ము పంచాయతీలో 1465, దశుమంతపురంలో 240 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు.

మజ్జిగ పంపిణీ



ఆమదాలవలస రూరల్: మజ్జిగను పంపిణీ చేస్తున్న సత్యసాయి సేవా సమితి సభ్యులు

ఆమదాలవలస రూరల్: మండలంలో అక్కులపేట ప్రధాన జంక్షన్ వద్ద సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ప్రయాణికులకు బుధవారం మజ్జిగ పంపిణీ చేశారు. జంక్షన్ వద్ద సేవా సమితి ఆధ్వర్యంలో వేసవి కాలం దృష్ట్యా ఏర్పాటు చేసిన చలివేంద్రంలో ప్రతిరోజూ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని సమితి సభ్యులు తెలిపారు. దాతల సహకారంతో మజ్జిగను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. వేసవికాలంలో ప్రయాణం చేసే ప్రయాణీకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

చలివేంద్రం ఏర్పాటు

కొత్తూరు: మండలంలోని మాకవరం గ్రామం కూడలి వద్ద మంగళవారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. రాయల గ్రామానికి చెందిన మోహన్‌రావు ప్రారంభించారు. పాదచారులు, ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ చేశారు.